# చల్లారి ఘనీభవించేవి.. డోమ్ ఆకారంలో ఉండేవి

**ఆర్ఆర్‌బీ - గ్రూప్స్ ప్రత్యేకం**

## జాగ్రఫీ

### శిలలు

- వివిధ ఖనిజాల సమ్మేళనమే శిల. అనేక ఖనిజాల సమూహం వల్ల శిల ఏర్పడుతుంది. అదే విధంగా అనేక మూలకాల సమూహం వల్ల ఖనిజం, శిలలు విచ్ఛిన్నం కావడం వల్ల నేల ఏర్పడుతుంది.
- శిలల గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని 'పెట్రోలజీ' అంటారు.
- శిలలను వాటి ఉద్భవ విధానం, భౌతిక ధర్మాల ఆధారంగా మూడు రకాలుగా విభజించడమైంది.
  1. అగ్ని శిలలు 2. అవక్షేప శిలలు
  3. రూపాంతర శిలలు

### అగ్ని శిలలు

- Ignis అంటే లాటిన్ భాషలో అగ్ని అని అర్థం.
- అగ్ని పర్వత ప్రక్రియ వల్ల భూమిపై ప్రథమంగా ఏర్పడిన శిలలు కాబట్టి వీటిని 'ప్రథమ శిలలు' అంటారు.
- భూ అంతర్భాగంలోని శిలాద్రవం ఉపరితలానికి చేరి ఘనీభవించడం వల్ల ఏర్పడిన శిలలను అగ్నిశిలలు అంటారు.
- అగ్నిశిలల్లో సిలికా 80 శాతం వరకు ఉంటే ఆమ్ల శిలలు అని అంటారు. ఉదా: గ్రానైట్ శిలలు.
- అగ్నిశిలలో సిలికా 40 శాతం లేదా 40 శాతం కంటే తక్కువగా ఉంటే వాటిని మౌలిక శిలలు లేదా క్షారశిలలు అంటారు. ఉదా: బసాల్ట్.
- **ఉద్గమ శిలలు:** శిలాద్రవం భూ ఉపరితలానికి వచ్చి చల్లారి ఘనీభవించడం వల్ల ఏర్పడే శిలలు. ఉదా: బసాల్ట్, ఆండిసైట్, రియొలైట్
- అంతర్గమ శిలలు: శిలాద్రవం భూ ఉపరితలానికి కొంచెం దిగువ భాగంలోని రాతి పొరల మధ్య ఘనీభవించడం వల్ల ఏర్పడే శిలలు. ఉదా: గ్రానైట్, గాబ్రో.
- **పాతాళ శిలలు:** భూమి లోపల శిలాద్రవం నెమ్మదిగా చల్లారి ఘనీభవించడం వల్ల ఏర్పడుతాయి.
- ఇవి రాజస్థాన్, మధ్యప్రదేశ్, చోటానాగపూర్, తమిళనాడు, ఏపీలో విస్తృతంగా ఉన్నాయి.
- **డైక్ శిలలు:** శిలాద్రవం ఉపరితలానికి వస్తూ మార్గమధ్యలో గోడవలె లేదా స్తంభం మాదిరిగా నిటారుగా ఘనీభవించడం వల్ల ఏర్పడుతాయి. ఈ శిలలో స్ఫటికాలు చిన్నగా ఉంటాయి. **ఉదా:** డోలరైట్.
- **బాతోలిత్ శిలలు:** అంతర్గమ అగ్నిశిలలో అత్యంత పెద్ద శిలాస్వరూపాలను బాతోలిత్‌లు అంటారు. బాతోలిత్‌లలో చిన్నవాటిని బాస స్టాక్, నెక్ అంటారు. ప్రపంచంలోనే అతిపెద్ద బాతోలిత్– అమెరికాలోని ఇడోహూ.
- **లాకోలిత్ శిలలు:** అంతర్భాగంలోని శిలాద్రవం ఉపరితలానికి చేరే మార్గంలో డోమ్ ఆకారంగా ఘనీభవించిన శిలలు.
- **సిల్ శిలలు:** శిలాద్రవం రెండు సమాంతర పొరల మధ్య చొచ్చుకొని ఘనీభవించగా ఏర్పడిన శిలలు.

### అవక్షేప శిలలు

- ఇవి ప్రథమ శిలల నుంచి ఏర్పడినందున వీటిని అనంతర శిలలు అని పిలుస్తారు.
- పొరల రూపంలో ఉన్నందున స్తరిత శిలలు అంటారు.
- ఇవి తక్కువ కాఠిన్యం కలిగి స్ఫటికాలు లేకుండా పొరలు పొరలుగా ఉంటాయి. వీటిలో శిలాజాలు ఉంటాయి. వీటిపై కెరటాల గుర్తులు ఉంటాయి.
- భూమిపై లభించే శిలల్లో 75 శాతం అవక్షేప శిలలే.



### రూపాంతర శిలలు

- అగ్ని శిలలు లేదా అవక్షేప శిలలు అధిక ఉష్ణోగ్రత లేదా అధిక పీడన ప్రభావాలకు లోనైనప్పుడు అవి తమ సహజసిద్ధ ధర్మాలను కోల్పోయి నూతన ధర్మాలను పొందడం ద్వారా ఏర్పడే శిలలే రూపాంతర శిలలు.
- వీటిని పరివర్తిత శిలలు అని కూడా అంటారు.
- ఇవి కఠినంగా ఉంటాయి. వీటిలో అతుకులు, పగుళ్లు ఎక్కువ.

| మాతృ శిల | రూపాంతర శిల |
|---|---|
| 1. గ్రానైట్ | నీస్ |
| 2. సున్నపురాయి | మార్బుల్ (పాలరాయి) |
| 3. ఇసుకరాయి | క్వార్జ్‌ట |
| 4. షేల్ | పలకరాయి |
| 5. బొగ్గు | గ్రాఫైట్, వజ్రం |

### వికోషీకరణం

- చలన రహితంగా ఉన్న పెద్ద పెద్ద పర్వతాలు, పీఠభూములు మొదలైన ఎత్తయిన భూభాగాలు కృశించి శిథిలం చేయబడి క్రమంగా విచ్ఛిన్నమై పోయే ప్రక్రియను వికోషీకరణం అంటారు.
- వికోషీకరణంలో క్రమక్షయం, శిలా శైథిల్యం అనే రెండు ప్రక్రియలు ఇమిడి ఉన్నాయి.

### క్రమక్షయం

- భూగోళంపై శిలలు రకరకాల ప్రక్రియల ద్వారా శిథిలమై క్రమక్రమంగా క్షయం చెందడాన్ని క్రమక్షయం అంటారు.
- నదులు, హిమనీనదాలు, పవనాలు మొదలైనవి వాటి క్రమక్షయం చేసే బాహ్య శక్తి ఏజెంట్లను క్రమక్షయం ఏజెంట్లు/క్రమక్షయ కారకాలు అంటారు.

### క్రమక్షయ కారకాలు

| కారకం | క్రమక్షయానికి అవలంబించే పద్ధతి |
|---|---|
| నదులు | భక్షణ, ఘర్షణ, రాపిడి, జలోత్పాదన చర్య |
| హిమనీనదాలు | ఉత్పతనం, గుంతలు చేయడం |
| పవనాలు | ఎగురవేత, అపఘర్షణ, రాపిడి |
| అంతర్భూజలం | లీచింగ్, ఘర్షణ, ద్రావణీకరణం |

### గార్జ్

- నదీ క్రమక్షయం వల్ల ఏర్పడే నిట్టనిలువు గోడలు కలిగిన ఇరుకైన లోయలను గార్జ్‌లు అంటారు. ఉదా: గోదావరి నదికి ఖమ్మం, ఆంధ్రప్రదేశ్‌లోని ఉభయ గోదావరి జిల్లా పాపికొండల్లో బైసన్‌గార్జ్ కలదు.

### అగాధ దరులు

- శుష్క ప్రాంతాల్లో నదులు జరిపే అధోముఖ కోత వల్ల ఏర్పడే V ఆకారపు లోయలను అగాధ దరులు అంటారు. ఇవి గార్జ్‌ల కంటే ఎక్కువ లోతు కలిగిన అగాధ లోయలు. ఉదా: అమెరికాలోని కొలరాడో నదికి గల గ్రాండ్ కాన్యన్ ప్రపంచంలోనే పెద్దది. దీని లోతు 2 కి.మీ, పొడవు 320 కి.మీ
- పెన్నా నదిపై కడప జిల్లాలో గండికోట వద్ద ఒక అగాధ దరి ఉంది. దీన్ని గండికోట గార్జ్ అంటారు. దీన్ని గ్రాంప కాన్యన్ ఆఫ్ ఇండియాగా పిలుస్తారు.

### జలపాతాలు

- నదీ జలాలు తమ ప్రవాహ దిశలో అకస్మాత్తుగా పతనం చెందినట్లయితే వాటిని జలపాతాలు అంటారు.

**ప్రపంచ ప్రసిద్ధ జలపాతాలు**

- ప్రపంచంలో అత్యంత ఎత్తయిన జలపాతం– ఏంజెల్స్ (వెనెజులా)
- ప్రపంచంలో అతిపెద్ద జలపాతం నయాగారా (ఇది కెనడా, అమెరికా సరిహద్దులో ఉంది)
- కుకెనాన్ (వెనెజులా)
- విక్టోరియా (జాంబియా)

**ఇండియాలో ప్రసిద్ధ జలపాతాలు**

- దేశంలో కుంచికల్ జలపాతం ఎత్తయినది. ఇది కర్ణాటకలోని షిమోగాలో ఉంది.
- జోగ్ జలపాతం శరావతి నదిపై ఉంది. (కర్ణాటక)
- కపిల్‌ధారా జలపాతం– కావేరి నదిపై (మధ్యప్రదేశ్)
- యన్నా జలపాతం– నర్మదా నదిపై (మహారాష్ట్ర)
- డుడుమా జలపాతం మాచ్‌ఖండ్ నదిపై ఉంది.
- దూధ్‌సాగర్ జలపాతం గోవాలో ఉంది.
- తెలంగాణలో కుంతాల జలపాతం ఎత్తయినది. ఇది ఆదిలాబాద్ జిల్లాలో కడెం నదిపై ఉంది.

### దుముకుడు మడుగు

- జలపాతంలో పై నుంచి నీరు దుమికిన చోటు క్రమక్రమంగా కోతకు గురవుతుంది. అక్కడ మడుగు లాగా తయారవుతుంది. దీన్నే దుముకుడు మడుగు అంటారు.

### రాపిడ్స్ (ఎత్తిపోతల)

- నదీ ప్రారంభ దశలో కొన్నిచోట్ల శిలల వాలు అధికంగా ఉన్నప్పుడు నదీ జలాలు దూకుతూ ప్రవహిస్తాయి. వీటినే రాపిడ్స్ లేదా ఎత్తిపోతలు అంటారు.
- భూ పటలంలో భూ ఉపరితలం నుంచి కిందకు 60 కి.మీ మందాన్ని కలిగి ఉన్న పొర ఉన్న పదార్థంలో దాదాపు 99 శాతం మూలకాలను కలిగి ఉంటాయి.

### రేఖాంశాలు

- భూమి మీద నిలువుగా గీసిన రేఖలను రేఖాంశాలు అంటారు.
- వీటి మొత్తం సంఖ్య 360. మొదటిసారి భూమిని 360 డిగ్రీలుగా విభజించిన తొలి శాస్త్రవేత్త హిప్పార్కస్.
- రేఖాంశాలను ఉపయోగించి ప్రధానంగా కాలాన్ని తెలుసుకోవచ్చు.
- భూమి తన చుట్టూ తాను తిరిగేటప్పుడు ఒక రేఖాంశం మీద మధ్యాహ్నం సమయంలో సూర్యకిరణాలు లంబంగా పడినప్పుడు ఆ రేఖాంశం మీద ఉన్న అన్ని ప్రాంతాల్లో కూడా మధ్యాహ్నం అవుతుంది. అందువల్ల రేఖాంశాలను 'మధ్యాహ్న రేఖలు' అంటారు.

### గ్రీనిచ్ రేఖాంశం

- ఈ రేఖ భూమిని నిలువుగా రెండు భాగాలుగా వేరు చేస్తుంది.
- పడమర వైపు ఉన్న భాగాన్ని పశ్చిమార్ధ గోళమని, తూర్పు వైపు ఉన్న భాగాన్ని పూర్వార్ధ గోళం అని పిలుస్తారు.
- $0^0$ రేఖాంశం నుంచి $1^0$ కోణంతో మిగిలిన రేఖాంశాలను గీస్తారు.
- భూమధ్య రేఖ వద్ద రెండు రేఖాంశాల మధ్య దూరం 111 కి.మీ.
- ధ్రువాల మధ్య రేఖాంశాలన్నీ కలుస్తాయి. అక్కడ వాటి మధ్య దూరం శూన్యం.
- రేఖాంశాలు అర్ధ వృత్తం ఆకారంలో ఉంటాయి. కాబట్టి వాటిని 'అర్ధ వృత్తాలు' అంటారు.
- $0^0$ రేఖాంశం మూడు ఖండాల గుండా ప్రయాణిస్తుంది. అవి ఐరోపా (బ్రిటన్, ఫ్రాన్స్, స్పెయిన్), ఆఫ్రికా (అల్జీరియా, మాలీ, బుర్కినో ఫాసో, ఘనా) అంటార్కిటికా, ఆర్కిటిక్ మహా సముద్రం, మధ్యధరా సముద్రం, అట్లాంటిక్ మహా సముద్రం గుండా ప్రయాణిస్తుంది.
- $0^0$ రేఖాంశం బ్రిటన్ రాజధాని లండన్ నగరంలో థేమ్స్ నది గుండా ప్రయాణిస్తుంది.
- $0^0$ రేఖాంశం లండన్‌లోని గ్రీనిచ్ అనే ఖగోళ పరిశోధన ప్రాంతం గుండా ప్రయాణించడం వల్ల దీన్ని గ్రీనిచ్ రేఖాంశం అని పిలుస్తారు.

### అంతర్జాతీయ దిన రేఖ

- $180^0$ తూర్పు, పశ్చిమ రేఖాంశాన్ని అంతర్జాతీయ దినరేఖ అని పిలుస్తారు.
- పశ్చిమార్ధ గోళంలో 179 రేఖాంశాలు, పూర్వార్ధ గోళంలో 179 రేఖాంశాలు ఉంటాయి.
- ఆ తర్వాత వచ్చే $180^0$ తూర్పు, పశ్చిమ రేఖాంశం ఒకటే ఉంటుంది. దీన్నే అంతర్జాతీయ దినరేఖ అంటారు. ఇది గ్లోబులో $0^0$ రేఖాంశానికి వెనుక వైపు జిగ్‌జాగ్‌గా ఉంటుంది.
- ఈ రేఖ బేరింగ్ సముద్రం, పసిఫిక్ మహా సముద్రం గుండా ప్రయాణిస్తుంది.
- $0^0$ రేఖాంశాన్ని అంతర్జాతీయ కాల ప్రామాణిక రేఖ గాను, $180^0$ తూర్పు, పశ్చిమ రేఖాంశాన్ని అంతర్జాతీయ దిన రేఖ అని పిలుస్తారు.

### స్థానిక కాలం

- స్థానిక కాలమానం ప్రకారం అంటే రేఖాంశంపై పగలు సూర్యుడు నడి నెత్తిన ప్రకాశించినప్పుడు 12 గంటలుగా తీసుకొని నిర్ణయించిన కాలాన్ని 'స్థానిక కాలం' అంటారు.

### ప్రామాణిక కాలం

- ఒక దేశానికి, ప్రాంతానికి కానీ ఒక ప్రామాణిక రేఖాంశాన్ని నిర్ణయించి ఆ రేఖాంశంపై ఉన్న స్థానిక కాలాన్ని ఆ దేశ లేదా ప్రాంత ప్రామాణిక కాలంగా వ్యవహరిస్తారు.
- ప్రపంచం మొత్తానికి గ్రీనిచ్ స్థానిక కాలాన్ని ప్రామాణిక కాలంగా వాడుతున్నారు.
- ఒక రోజులో (24 గంటలు) భూమి 360 రేఖాంశాలను భ్రమిస్తుంది.
- ఒక రేఖాంశాన్ని దాటడానికి భూమి తీసుకొనే సమయం 4 నిమిషాలు.
- $15^0$ రేఖాంశాలను దాటడానికి భూమి తీసుకొనే సమయం ఒక గంట. దీన్నే టైమ్ జోన్ అంటారు. ప్రపంచంలో 24 టైమ్ జోన్లు ఉన్నాయి.

**గమనిక:** ప్రపంచంలో అత్యధిక టైమ్ జోన్ల (12)ను ఫ్రాన్స్ కలిగి ఉంది. రష్యాకు (11), అమెరికా (11), కెనడా (6), ఆస్ట్రేలియా (9) టైమ్ జోన్లను కలిగి ఉన్నాయి.

- భారత్‌లో టైమ్ జోన్ల సంఖ్య 2. (భారత భూభాగం $68^0$–$97^0$ తూర్పు రేఖాంశాల మధ్య కలదు. (సుమారుగా 30 రేఖాంశాల మధ్య)
- భారత కాల ప్రామాణిక రేఖ $82\ 1/2^0$ తూర్పు రేఖాంశం.

### భూమి అంతర్నిర్మాణం

- భూమి లోపలి భాగాన్ని భూ అంతర నిర్మాణం అంటారు.
- భూమి వ్యాసార్ధం 6,440 కి.మీ (భూమి ఉపరితలం నుంచి భూ కేంద్రం మధ్య దూరం)
- భూమి లోపలి భాగాన్ని మూడు పొరలుగా వర్గీకరించారు. అవి...
  1. భూపటలం 2. భూప్రావారం
  3. భూకేంద్రం

**జీబీకే పబ్లికేషన్స్ సౌజన్యంతో..**

**విద్య, ఉద్యోగ సమాచారం**

### రైట్స్ లిమిటెడ్‌లో...

**రైట్స్ లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 12
- పోస్టులు: రెసిడెంట్ ఇంజినీర్, ప్రాజెక్ట్ అసోసియేట్, గ్రూప్ జనరల్ మేనేజర్ (హెచ్‌ఆర్)
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- ఇంటర్వ్యూ తేదీలు: మే 14, 24
- వెబ్‌సైట్: www.rites.com

### ఎన్‌ఎండీఎఫ్‌సీలో..

**ఢిల్లీలోని నేషనల్ మైనారిటీస్ డెవలప్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఎన్‌ఎండీఎఫ్‌సీ)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 10
- పోస్టులు: డిప్యూటీ మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్, ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- వెబ్‌సైట్: www.nmdfc.org

### యూపీఎస్సీలో...

**కేంద్రంలోని వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 51
- పోస్టులు: సైంటిస్ట్ బీ, ట్రెయినింగ్ ఆఫీసర్, సీనియర్ వెటర్నరీ ఆఫీసర్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: మే 15
- వెబ్‌సైట్: https://upsconline.gov.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

- ఆర్.ఆర్.బి : జీవ భూగోళ శాస్త్రం, కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# బుద్ధుడు మొట్టమొదటి అధికారిక ఉపదేశాన్ని ఎక్కడ ఇచ్చాడు?

**ఆర్ఆర్‌బీ - గ్రూప్స్ ప్రత్యేకం**

## భారతదేశ చరిత్ర

**ఏప్రిల్ 20 తరువాయి**

117. జైన మతాన్ని ఆదరించిన బాదామీ చాళుక్య రాజు?
1. రెండో విక్రమాదిత్యుడు
2. అమ్మరాజు 3. భీమ
4. బాడప

118. 12వ శతాబ్దంలో గుజరాత్‌లో జైన మతాన్ని ప్రచారం చేసిన రాజు?
1. నీత మార్గ 2. సుభద్ర
3. సిద్ధరాజ జయసిన్హా
4. మాధవ సోలంకి

119. 'తేరపంథీలు' 'సమైయాస్' ఏ మతంలోని శాఖలు?
1. హిందూ 2. పురులు
3. కురులు 4. బోధుకులు

120. జైన పండితులైన భద్రబాహు, స్థూల భద్రుల విభేదాల ఫలితంగా జైన మతం?
1. నిగ్రంథులు 2. పురులు
3. కురులు 4. బోధకులు

121. జైన పండితులైన భద్రబాహు, స్థూల భద్రుల విభేదాల ఫలితంగా జైన మతం?
1. రెండు శాఖలుగా చీలింది
2. నాలుగు శాఖలుగా చీలింది
3. ఉత్తరాపథంలో అంతరించింది
4. దక్షిణాపథంలో వ్యాపించింది

122. సుప్రసిద్ధ జైన పండితుడు కలకాచార్యులు ఏ రాజ్యానికి చెందినవాడు?
1. మగధ 2. వంగ
3. వైశాలీ 4. ఉజ్జయినీ

123. 'కల్పసూత్ర' అనే సుప్రసిద్ధ జైన గ్రంథకర్త ఎవరు?
1. కలకాచార్యులు 2. మహావీరుడు
3. సుబంధు 4. భద్రబాహుడు

124. మహావీరుని తరువాత గొప్ప జైన మతాచార్యుడు?
1. భద్రబాహు 2. సంభూత విజయ
3. స్థూలభద్ర 4. హేమచంద్ర

125. 'రత్నమాలిక' అనే ప్రసిద్ధ జైన గ్రంథ రచయిత?
1. భద్రబాహు 2. సుబంధు
3. ఖారవేలుడు 4. అమోఘవర్షుడు

126. శ్వేతాంబర జైన శాఖకు నాయకుడు?
1. హేమచంద్ర 2. స్థూలభద్రుడు
3. భద్రబాహు 4. ఎవరూ కాదు

127. జైన మత సిద్ధాంతాలకు మహావీరుడు చేర్చిన ముఖ్య సూత్రమేది?
1. అహింస 2. సత్యం
3. బ్రహ్మచర్యం 4. అస్తేయం

128. రెండో జైన పరిషత్ ఎవరి అధ్యక్షతన ఎక్కడ జరిగింది?
1. జినసేన–వైశాలి
2. క్షమశ్రమణ–వల్లభి
3. గుణభద్ర–శ్రావణబెళగోళ
4. అమోఘవర్షుడు – మాన్యఖేటం

129. 'తథాగతుడు' 'శాక్యముని' అని ఎవరికి మారు పేర్లు?
1. నారాయణుడు 2. మహావీరుడు
3. శివుడు 4. బుద్ధుడు

130. కింది వాటిని జతపర్చండి?

| బౌద్ధ పరిషత్తులు | జరిగిన ప్రదేశాలు |
|---|---|
| 1. మొదటి పరిషత్తు | ఎ. పాటలీపుత్రం |
| 2. రెండో పరిషత్తు | బి. రాజగృహం |
| 3. మూడో పరిషత్తు | సి. కశ్మీర్ |
| 4. నాలుగో పరిషత్తు | డి. వైశాలి |

సంకేతాలు

| | 1 | 2 | 3 | 4 |
|---|---|---|---|---|
| 1. | డి | బి | సి | ఎ |
| 2. | బి | డి | సి | ఎ |
| 3. | డి | బి | ఎ | సి |
| 4. | బి | డి | ఎ | సి |

131. బుద్ధునికి 'సాంఖ్య దర్శనం' నేర్పిన గురువు పేరు?
1. అశ్వమిత్రుడు 2. ఉపగుప్తుడు
3. జీవకుడు 4. అలారకలామ

132. బుద్ధునికి 'యోగభాస్యం' నేర్పిన గురువు?
1. రామభద్రుడు 2. జీవకుడు
3. అలారమిత్రుడు
4. రుద్రలి రామపుత్ర

133. 'సంబోధి' అంటే?
1. బుద్ధుడు భార్యాబిడ్డలను వదిలి వెళ్లడం
2. బుద్ధుడు తపస్సును ప్రారంభించడం
3. బుద్ధుడికి గయ వద్దగల అశ్వత్థ వృక్షం కింద జ్ఞానోదయమవడం
4. బుద్ధుడు– యశోధరల వివాహం

134. బుద్ధుని ప్రియశిష్యుడు?
1. నందిమిత్రుడు 2. ఆనందుడు
3. సుందర్ 4. కవిరాజ్

135. 'మల్ల' రాజ్య రాజధాని?
1. రాజగృహం 2. వత్స
3. కుశీనగరం 4. మిథిల

136. 'వినియ పీఠకం'లో వివరించిన అంశం?
1. బుద్ధుని బాల్య జీవిత విశేషాలు
2. బుద్ధుని వివాహ జీవితం
3. బుద్ధుని వైరాగ్య జీవితం
4. బౌద్ధ భిక్షువులు ఆచరించాల్సిన క్రమశిక్షణ



137. తొలి బౌద్ధ సంగీతి ఎక్కడ జరిగింది?
1. మగధ 2. రాజగృహం
3. పాదపురి 4. కుశీ నగరం

138. తొలిబౌద్ధ సంగీతికి అధ్యక్షత వహించిన వాడు?
1. మొగలిపుత్తతిస్స 2. వసుమిత్రుడు
3. సభాకామి 4. మహాకాశ్యపుడు

139. బుద్ధుని మరణానంతరం రెండో బౌద్ధ సంగీతి ఎన్ని సంవత్సరాల తరువాత వైశాలిలో జరిగింది?
1. 100 2. 150
3. 200 4. 99

140. బౌద్ధ మత అనుచరులు ఎన్నో బౌద్ధ సంగీతి అనంతరం రెండు శాఖలుగా చీలారు?
1. 1 2. 2
3. 3 4. 4

141. అశోక చక్రవర్తితో సంబంధం ఉన్న బౌద్ధ సంగీతి?
1. 1 2. 2 3. 3 4. 4

142. నాలుగో బౌద్ధ సంగీతిని ఏర్పాటు చేసిన రాజు?
1. కనిష్కుడు 2. అశోకుడు
3. అజాతశత్రువు 4. బింబిసారుడు

143. 'అభిదమ్మపీఠకం' ఎన్నో బౌద్ధ సంగీతి చర్చల ఫలితంగా రూపొందింది?
1. 1 2. 2 3. 3 4. 4

144. వసుమిత్రుడు , అశ్వఘోషుడు పాల్గొన్న బౌద్ధ సంగీతి ఎక్కడ జరిగింది?
1. రాజగృహం 2. కుందలవనం
3. పాటలీపుత్రం 4. వైశాలి

145. బౌద్ధ మతం ఎక్కడ జరిగిన 'బౌద్ధ సంగీతి' అనంతరం 'మహాయానం' 'హీనయానం' అనే రెండు శాఖలుగా చీలింది?
1. రాజగృహం 2. వైశాలి
3. పాటలీపుత్రం
4. కుందలవనం

146. బుద్ధుడు తన మొట్టమొదటి అధికారిక ఉపదేశాన్ని ఎక్కడ ఇచ్చాడు?
1. రాజగృహం 2. అమరావతి
3. సారనాథ్ 4. పావాపురి

147. బుద్ధుని మొదటి పేరు?
1. సిద్ధార్థ 2. వాసిష్ఠి
3. జామాలి 4. వాసుదేవ

148. భారతదేశంలో బౌద్ధమతానికి అశోకుడు చేసిన సేవను జపాన్‌లో ఏ రాజు చేశాడు?
1. కామరూర
2. సుయికో చక్రవర్తి
3. షోటో రాకుమారుడు
4. ఎవరూ కాదు

149. 'మహాయాన బౌద్ధ సన్యాసులు – అనుచరులు' ఉపయోగించిన భాష
1. పాళీ 2. మాగధి
3. అర్ధమాగధి 4. సంస్కృతం

150. బౌద్ధ మతాన్ని స్వీకరించిన గ్రీకురాజు
1. అలెగ్జాండర్ 2. మీనాండర్
3. పెరిప్లస్ ది గ్రేట్ 4. అండియోకస్

151. బౌద్ధ మతంలోని మహాసాంఘికులు అనే శాఖ వారు?
1. మార్పును ఆశించినవారు
2. మార్పును కోరనివారు
3. ఉపవాస దీక్ష కోరేవారు
4. ఏదీకాదు

152. బుద్ధుడు జన్మించిన స్థలం?
1. ఉరువేల గ్రామం
2. లుంబిని గ్రామం
3. జృంభిక గ్రామం 4. ఏదీకాదు

153. బుద్ధుడి ధర్మపత్ని పేరు?
1. యశోధర 2. గోప
3. బింబ 4. సుజాత

154. పద్మపాణి కుడ్యచిత్రం గల బౌద్ధ గుహాలయం ఉన్నచోటు?
1. అజంతా 2. ఎల్లోరా
3. కార్లే 4. బెడ్సా

155. పాళీ భాషలో ఎవరు 'మిళిందపన్హా' అనే రచన చేశారు?
1. బుద్ధదత్త 2. నాగసేన
3. బుద్ధఘోష 4. ధమ్మపాల

156. దక్కన్‌లో రెండు గొప్ప బౌద్ధ మత కేంద్రాలు?
1. అజంతా– ఎల్లోరా
2. నాసిక్– కొల్హాపూర్
3. అమరావతి– నాగార్జున కొండ
4. ఏదీకాదు

157. క్రీ.పూ 4వ శతాబ్దంలో ఏ జైన గురువు ఆధ్వర్యంలో మగధ నుంచి అనేక మంది జైనులు కర్ణాటకలో శ్రావణబెళగోళకు వలస వెళ్లారు?
1. నాగార్జున 2. సంఘదాస
3. హరిభద్ర 4. భద్రబాహు

158. దేశంలో జైనం ఏ ప్రాంతాల్లో బాగా ప్రచారమైంది?
1. రాజస్థాన్– గుజరాత్
2. రాజస్థాన్– బెంగాల్
3. గుజరాత్– కేరళ
4. ఆంధ్ర– అస్సాం

159. క్రీ.పూ 3వ శతాబ్దంలో పాటలీ పుత్రంలో జరిగిన మొదటి జైన పరిషత్‌లో ఏ జైన గ్రంథాలు రూపొందాయి?
1. పుర్వాస్ 2. 12 అంగాలు
3. 10 ప్రక్రియలు 4. ఏదీకాదు

160. మహావీరునికి 'జ్ఞానోదయం' కలిగిన గ్రామం పేరు?
1. కుంద 2. వైశాలి
3. గయ 4. జృంభిక

161. త్రిరత్నాలను ప్రబోధించిన మతం?
1. జైనం 2. బౌద్ధం
3. వైష్ణం 4. శైవం

162. జైన మతం ప్రకారం ఒక వ్యక్తి కేవల జ్ఞానాన్ని పొందడానికి ఎన్ని ఆధ్యాత్మిక పురోగమన దశలు దాటాలి?
1. 7 2. 4 3. 14 4. 12

163. దక్కన్‌లో క్రీ.శ 8 నుంచి 10వ శతాబ్దం వరకు పరిపాలన చేసిన ఏ రాజవంశం జైనమతం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించింది?
1. రాష్ట్రకూటులు
2. బాదామి చాళుక్యులు
3. కదంబులు 4. పల్లవులు

164. జైన పండితుల్లో ఎవరు గొప్పవాడు?
1. భద్రబాహు 2. ధ్రువ
3. స్థూలభద్ర 4. హేమచంద్ర

165. చైనాలో బౌద్ధ మతం ఏ శతాబ్దంలో ప్రవేశించింది?
1. క్రీ.పూ 3 2. క్రీ.శ 1
3. క్రీ.పూ 2 4. క్రీ.శ 3

166. చైనాలో బౌద్ధ మత సూత్రాలను ప్రచారం చేయడంలో ఏ ప్రాంతానికి చెందిన బౌద్ధ సన్యాసులు కీలక పాత్ర పోషించారు?
1. కశ్మీర్ 2. టిబెట్
3. కొటాన్ 4. కుచి

167. భారతదేశపు తూర్పు దిశన బౌద్ధాన్ని ప్రచారం చేసిన రాజులు?
1. గంగరాజులు 2. పాలరాజులు
3. యాదవులు 4. గజపతులు

168. మధ్య ఆసియాలో క్రీ.శ ఆరంభం కంటే ముందున్న గొప్ప బౌద్ధ కేంద్రం?
1. యార్కండ్ 2. కొటాన్
3. కాష్గర్ 4. తాష్కెంట్

169. చైనాలో 'మాధ్యమిక బౌద్ధం' ప్రచారం చేయడంలో ప్రధాన పాత్ర పోషించిన భారతీయ సంతతికి చెందిన బౌద్ధ పండితుడు?
1. కుమార జీవ 2. పరమార్థ
3. బోధిధర్మ 4. బోధిపుచి

170. ఉత్తర భారతదేశంలోని సాంచీ, బార్హుత్ స్థూపాల కంటే పెద్దది, కళాత్మకమైంది దక్షిణాపథంలోని స్థూపం ఏది?
1. అమరావతి 2. భట్టిప్రోలు
3. ఘంటసాల 4. నాగార్జునకొండ

171. క్రీ.పూ 6వ శతాబ్ద ఆరంభంలో ఉత్తర భారతదేశంలో వెలుగులోకి వచ్చిన షోడశ మహాజనపదాల సంఖ్య?
1. 15 2. 16 3. 18 4. 10

172. కాశీ షోడశ మహాజనపదం ఏ రెండు నదుల మధ్య కేంద్రీకృతమై ఉంది?
1. గంగా–యమున 2. సింధూ–రావి
3. గంగా– గండక్ 4. వరణ–అశి

173. సరయూ నదీ తీరాన ఏ మహాజనపదం కేంద్రీకృతమై ఉంది?
1. అంగ 2. మగధ
3. వజ్జి 4. కోసల

174. మగధ రాజైన అజాతశత్రువుకు శత్రువైన కాశీరాజు?
1. ప్రవరసేన జిత్తు 2. ప్రసేన జిత్తు
3. ఇంద్రసేన జిత్తు
4. ప్రభాకరసేన జిత్తు

175. బౌద్ధుడైన అమరసింహుని ప్రసిద్ధ రచన
1. అమర కోశం 2. వాసవ దత్త
3. మేఘదూతం 4. ఏదీకాదు

176. షోడశ మహాజనపదాల కాలంలో గ్రామ అధికారి?
1. పురోహిత 2. సర్వరథకులు
3. వ్యవహారికులు 4. భోజకుడు

177. 'గాంధార' రాజధాని, దాని రాజు?
1. తక్షశిల– పుష్కరశరి
2. తక్షశిల–జీవమిత్రుడు
3. తక్షశిల–అజీవకుడు
4. తక్షశిల–పుష్కరసోమ

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 117.1 | 118.3 | 119.4 | |
| 120.1 | 121.1 | 122.4 | 123.4 |
| 124.2 | 125.4 | 126.2 | 127.3 |
| 128.2 | 129.4 | 130.4 | 131.4 |
| 132.4 | 133.3 | 134.2 | 135.3 |
| 136.4 | 137.2 | 138.4 | 139.1 |
| 140.2 | 141.3 | 142.1 | 143.3 |
| 144.2 | 145.4 | 146.3 | 147.1 |
| 148.3 | 149.4 | 150.2 | 151.1 |
| 152.2 | 153.1 | 154.1 | 155.2 |
| 156.3 | 157.4 | 158.1 | 159.2 |
| 160.4 | 161.1 | 162.3 | 163.1 |
| 164.4 | 165.2 | 166.4 | 167.2 |
| 168.2 | 169.1 | 170.1 | 171.2 |
| 172.4 | 173.4 | 174.2 | 175.1 |
| 176.4 | 177.1 | | |

**తెలుగు అకాడమీ సౌజన్యంతో..**